ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 21
సంచిక : 21
పేజీలు : 3

మంగళవారం, ఆగస్టు19, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## ములుగు జిల్లాలో కుంభవృష్టి

**-నీట మునిగిన ఇండ్లు, పంట పొలాలు**

**టి మీడియా , ఆగస్టు 18 ,ములుగు :** ములుగు జిల్లాలో వర్షందంచికొడుతున్నది. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. కరెంట్ స్తంభాలు

మిగతా 3లో

# భూరికార్డుల టాంపరింగ్


**- విలువ రూ.1000 కోట్లు, ఒకే రెవిన్యూ**

**- ధరిణి అడ్డం పెట్టుకుని**

**గత ప్రభుత్వ పెద్దల బాగోతం**

**- నలుగురే కీలకం..?**

**టి మీడియా,ఆగస్ట్ 17, ప్రత్యేక ప్రతినిధి :**
తెలంగాణ రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లా పాలెరు నియోజిక వర్గం లో భారీ భూ రికార్డుల ట్యాంపరింగ్ వ్యవహారం ఒకటి వెలుగు చూసింది. గత ప్రభుత్వ కాలం పెద్దలు అప్పుడు చేసిన ఈ దందా విలువ సుమారు రూ. 1000 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇది కేవలం ఒక రెవిన్యూది మాత్రమే.. నియోజకవర్గం మొత్తం గత కాలంలో టాంపరింగ్ లు జరిగాయి. వీటిలో కొన్ని బాగోతాలు ప్రస్తుత ప్రభుత్వం వద్దకు చేరడంతో.. అంతర్గత విచారణ చేస్తున్నట్లు సమాచారం. ధరిణి వచ్చే ముందు మ్యాన్యువల్ రికార్డుల్లో ప్రభుత్వ, సీలింగ్,ఆసైన్ భూములను ప్రైవేట్ గా కొంత మంది ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూములుగా,స్థానికంగా లేని మరికొందరివి బినామి పేర్లు రాయించి రికార్డు ల్లో మార్పు లు చేసారు. మార్చిన వివరాలం ధరిణి లో ఎక్కించారు. ధరిణి లోను ఆన్లైన్ మార్పులు జరిగాయి. అందుకు సంబందించిన కీలక ఆధారాలు టి మీడియా 4 నెలలు శ్రమించి సంపాదించింది. కేవలం 5 గురు ప్రత్యక్ష పాత్ర వహించగా పరోక్షంగా మరి కొందరు ఉన్నారు.ఇదే ముఠా





ప్రవైట్ ఫెన్సింగ్ లో సీలింగ్ భూమి

పాలేరు తో పాటు, ఖమ్మం నియోజిక వర్గం లోను దందాలు చేసింది.సర్వే నెంబర్ వారీగా ఆ భూముల స్టేటస్ పై ఖమ్మం ఆర్డీ ఓ ని సమాచార హక్కు క్రింద కోరిన, జిల్లా అధికారులు ఆదేశించిన 13 నెలలు అయినా సమాధానం లేదు..

**వివరాల్లోకి వెళితే...**

పాలేరు నియోజక వర్గంలో గత ప్రభుత్వ కాలంలో అత్యంత వివాదాల కేంద్రంగా ఉన్న మండలం లో కూసుమంచి ఒకటి. ఇటీవల బ్రతికున్న వారికి డెత్ సర్టిఫికెట్ జారీ చేసి వార్తల్లోకి ఎక్కింది. ఇక్కడి గత రెవిన్యూ అధికారు లు కొంత మంది పై గతం లో పోలీస్ పిర్యాదు లు,ధర్నాలు రాజీలు కూడా జరిగాయి. అయినా



హైవే నుండి డైరెక్ట్ ...లింక్ రోడ్

తీరు మారడం లేదు. మాజీమంత్రి అమరులు లింగాల వెంకట రెడ్డి ప్రాతినిధ్యం కాలంలో ఆయన ముఖ్య అనుచరు లుగా ఉన్న కొంత మంది అటు తరువాత కాలంలో బిఆర్ఎస్ లో చేరారు. మంత్రి తుమ్మల ప్రాతినిధ్యం కాలం లో ఆయన వెంట చేరి దందాలు చేసే ప్రయత్నం చేయటం, తుమ్మల తో కట్ చేయడం చేసారు. అయినా పట్టు విడవని అక్ర మార్కులు బిఆర్ఏస్ నుండి గెలిచిన కందాల ప్రక్కన చేరారు. తుమ్మల కాలంలో ప్రతీపాదించిన ఖమ్మం సూర్యాపేట హైవె కందాల కాలంలో పనులు ప్రారంభంతో భూమి రేట్లు పెరిగాయి. లక్షల నుండి ఎకరం రూ. కోట్లకు చేరింది. తిరిగి అక్రమార్కుల కళ్లు భూ రికార్డుల వైపు మళ్లాయి.అప్పటి అధికారులు సహకారంతో వివరాలు సేకరించి రికార్డుల కు విరుద్ధంగా పొజిషన్ లో ఉన్న వారికి

మిగతా 3లో

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కారం

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టి మీడియా , ఆగస్టు 18 ,ఖమ్మం:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే అన్ని శాఖల సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా హాజరు నమోదు చేయాలని, అందరూ సమయపాలన పాటించాలని, దీనిని డిఆర్ఓ, కలెక్టరేట్ ఏఓ స్థాయిలో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు.జనవరి ఒకటి నుండి ఇప్పటి వరకు మున్సిపల్ కార్పోరేషన్ వద్ద 37, జిల్లా విద్యా శాఖ అధికారి వద్ద 28, సర్వే ల్యాండ్ రికార్డ్స్ 26, ఎన్.పి.డి.సి.ఎల్ 22, జి.జి.హెచ్. 17, వైద్య ఆరోగ్య శాఖ 8, పంచాయతీ రాజ్ శాఖ వద్ద 7 జిల్లా ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు సి.ఎం. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారమన కార్యాలయాలకు ప్రజా ప్రతినిధులు పంపే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో పని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యల వివరాలు అందించాలని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం గ్రామానికి చెందిన కొప్పుల బుచ్చమ్మ తన భర్త నుండి వారసత్వంగా సంక్రమించిన భూమి తన పేరు మీద రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడానికి తన కుమార్తెలు అడ్డుపడుతూ, వృద్ధాప్యంలో ఉన్న తనను ఇబ్బంది పెడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఖమ్మం నగరానికి చెందిన జోగుపర్తి వెంకమ్మ తన ఇద్దరు



కుమారులపై గతంలో ఫిర్యాదు చేశానని, కలెక్టర్, ఫిబ్రవరి 2025 లో జారీ చేసిన ఆర్డర్ ను తన కుమారులు పాటించడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ, సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం కలెక్టర్ జారీ చేసిన అవార్డు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు.నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ (ఎన్.యూ.జే.డి.ఎస్.) ఖమ్మం డివిజన్ సెక్రటరీ ఎం. రామ్ ప్రసాద్ రావు, భారత తపాలా శాఖలో దామాషా ప్రకారం పని చేసే గ్రామీణ తపాల సేవకులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు

మిగతా 2లో






## పీజీ కళాశాలలో టెక్ స్కై జాబ్ మేళ

**టి మీడియా , ఆగస్టు 18 ,ఖమ్మం:** నగరంలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో విద్యార్థులకు ఐటీ హబ్ కు చెందిన ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ టెక్ స్కై ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. మేనేజర్ సైదేశ్వర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ సమక్షంలో నిర్వహించిన ఈ ఎంపికులకు పీజీ, బీపీఈడి కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరు కాగా విడతల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించి నైపుణ్యం, అర్హతలు కలిగిన పలువురిని రిక్రూటర్లుగా ఎంపిక చేశారు. వీరికి స్థానిక ఐటీ హబ్ లో చివరి దశ ఎంపికలు ఉంటాయాన్ని సెలక్ట్ అయిన వారికి తమ కంపినిలో ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు మేనేజర్ సైదేశ్వర్ తెలిపారు. యూకే, యూఎస్ఏ లోని సాఫ్ట్ వేర్ కంపెనీలకు అనుసంధానం గా వీరి విధులు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించి ఉపాధి కల్పించేందుకు తమ కళాశాలలో ప్లేస్ మెంట్ నిర్వహించిన టెక్ స్కై యాజమాన్యానికి ప్రిన్సిపల్ రవికుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. సేల్స్ మెన్ సమీర్, హెచ్ ఆర్ లు రవితేజ, దుర్గాప్రసాద్, పృథ్వి, అనుదీప్, సురేష్, హసీనా, హరికృష్ణ,, కళాశాల అధ్యాపకులు లక్ష్మీ హరిత, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## .రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**వ్యవసాయ అధికారి బి తారా దేవి**

**టీ మీడియా ఆగస్టు 18 కామేపల్లి:** మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగినది . గోదాములలో ఉన్న ఎరువుల లభ్యతను, స్టాకు రిజిస్టర్ లను, స్టాకు బోర్డులను , బిల్ బుక్కులను ,పి.ఓ.స్ మిషన్ లలో ఉన్న స్టాక్లనులను తనిఖీలు చేయడమైనది.మండలంలో యూరియా కొరత ఎక్కడ లేదని ,తప్పనిసరిగా రైతు సోదరులు ప్రస్తుతం తమ పంటలకు సరిపడా మోతాదు ప్రకారమే యూరియా వాడకం చేసుకోవాలని, యూరియా దొరకదని అనవసరంగా అపోహలు పెంచుకొని తమ ఇండ్లలో ఉపయోగించుకోకుండా ఇండ్లలో స్టాక్స్ పెట్టుకోరాదని దీనివల్ల ప్రస్తుతం అవసరం ఉన్న రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటు కావున అవసరానికి మించి యూరియా కట్టలను తీసుకొని ఇండ్లలో నిలువ పెట్టుకోరాదని ,మండలానికి సరిపడా యూరియా వస్తూ ఉన్నదని ,అందుబాటులో ఉన్నదని ,కనుక రైతులు ఎక్కడ కూడా యూరియా లేదు అనే భావనకు గురి కావద్దని తెలియజేస్తూ పంటలకు సరిపడా యూరియా ని మోతాదు ప్రకారంవాడుకోవాలనితెలియజేయడమైనది. నానో యూరియా మరియు నానో డిఏపి వాడకం పైన వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని కానుక నానో యూరియా , నానో డిఏపి వాడకం పైన అవగాహన పెంచుకొని పంటలకు వాడుకోవాలని తెలియజేయనయినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. తారా దేవి, సొసైటీ సీఈవో గాదె నాగయ్య, ప్రైవేట్ డీలర్లు కట్ట కిషోర్, కొయ్య వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## వేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**టీ మీడియా,ఆగస్టు18, సింగరేణి (కారేపల్లి) :**
పోలంపల్లి గ్రామపంచాయతీలో ప్రభుత్వం నుండి మంజూరైన 20 ఇందిరమ్మ గృహాలు వేగంగా నిర్మాణాలు సాగుతున్నాయని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్రు నాయక్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే నాల్గు ఇండ్లు స్లాబు లెవల్ వచ్చాయని మిగతావి లెంటల్ లెవల్ కు చేరుకున్నాయన్నారు. లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు అవుతుండడంతో ఉత్సాహంగా నిర్మాణాలు సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించిన వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.ఇండ్ల నిర్మాణంలో ఎప్పటికప్పుడు బిల్లులు ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్న ఏ ఈ నాగేంద్రబాబు , గ్రామపంచాయతీ కార్యదర్శి రవికుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో పోలంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.



# జిల్లాలో యూరియా కొరత లేదు



**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అధికంగా 3250 మెట్రిక్ టన్నుల సరఫరా**

**%-%టీ మీడియా, ఆగస్టు 18 ,ఖమ్మం:** జిల్లాలో సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే నేటికీ 3250 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో యూరియా లభ్యత, సరఫరాపై సంబంధిత జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్ అధికారులు, పోలీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రస్తుతం 2700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని, రైతులు అనవసరంగా గందరగోళానికి గురి కావద్దని అన్నారు.రైతులు ప్రస్తుత అవసరాలకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. ఎకరం భూమికి బస్తా యూరియా వేయాల్సి వస్తే ఒకేసారి వేయకుండా 15 రోజులలో 2 దఫాలుగా యూరియా చల్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి రైతుల అవసరం మేరకు మాత్రమే యూరియాను అమ్మేలా చూడాలని అన్నారు. కల్లూరు, తల్లాడ ప్రాంతంలో మరింత మానిటరింగ్ అవసరమని అన్నారు. ఏ.ఈ.ఓ లతో సమన్వయం చేసుకుంటూ లైన్లు లేకుండా సజావుగా యూరియా అమ్మాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తన పరిధిలో రైతులు ఒకేసారి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు చెప్పులు లైన్ లో పెడ్తున్నారు అనే పరిస్థితి ఉంటే సంబంధిత సొసైటీ అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని, రైతులు నిర్దేశించిన టైంలో వచ్చి 10 నుంచి 15 నిమిషాలలో యూరియా తీసుకొని వెళ్లేలా ఉండాలని అన్నారు.యూరియాను అధికంగా కొంటున్న, తరచుగా కొంటున్న వారిని గుర్తించాలని అన్నారు. సన్న, చిన్నకారు రైతులకు యూరియా బ్యాగుల సరఫరాను ప్రాధాన్యతగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా డైవర్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రోజు యూరియా స్టాక్ వివరాలు అందరికి తెలియజేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఒక చోట అధిక సంఖ్యలో రైతులు యూరియా కోసం వస్తే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తీసుకుని వచ్చి పంపిణీ చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ రైతులు ధర్నా చేయాల్సిన అవసరం లేదని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా సేల్ పెంచాలని అన్నారు. యూరియా అందుబాటులో ఉన్న కొంత మంది కావాలని తప్పుడు ప్రచారాలు చేసి రైతులతో ధర్నా చేయించాలని చూస్తున్నారని, అవసరం ఉన్న చోట స్టాక్ కేటాయించి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య,జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మాజీ ఎంపీ నామ**

**టీ మీడియా ,ఆగస్టు 18 ,ఖమ్మం:**
రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు విస్తరించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అధికారులు తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిల్వ ఉండటం, కాలువలు పొంగిపోవడం జరుగుతున్నందున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో తగిన శానిటేషన్ చర్యలు చేపట్టాలని, డ్రైనేజీలు శుభ్రపరచడం, చెత్త పారవేయడం, బ్లీచింగ్ చల్లడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజలకు వైద్య సదుపాయాలు సకాలంలో అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున వీరిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూడా నామ ప్రభుత్వాన్ని కోరారు.

**విద్యార్థునుల అస్వస్థత**

ఇటీవల కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థునులు వరుసగా అస్వస్థతకు గురవుతున్న సంఘటనపై నామ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థునులు ఆరోగ్యంగా ఉండేలా పాఠశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, తాగునీరు, భోజనం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కారం

చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏ.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూర్ మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పిల్లి సర్వేష్ తనకు దివ్యాంగ ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం వికలాంగుల కాలనీకి చెందిన వేముల చంద్రకళ తాను ఆన్ లైన్ లో కొత్త కరెంట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నా ననీ, సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




## గ్రీవెన్స్ డే కి అధికారులు గైర్హాజరు.

**-కాళీ కుర్చీలతోప్రజా వాణి.**

**టీ మీడియా ఆగస్టు 18, కొణిజర్ల**
:ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రీవెన్స్ డే రోజున గతంలో జిల్లాలోని నలుమూల నుంచి కలెక్టర్ ఆఫీస్ కి వచ్చి ఫిర్యాదు ఇచ్చేవారు. ఇది సులభతరం చేసేందుకు. ప్రస్తుత ప్రభుత్వం మండల కేంద్రాలలోనే గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల సమస్యలు తీరాలని ఇసులుబటు కల్పించారు.కాని కొణిజర్ల మండల కేంద్రంలోని "గ్రీవెన్స్ డే"లొ బాగం గా ప్రజా వాణి గం 11:30 నిల సమయం నుండి అధికారులు కుర్చీలు ఖాళీగా ఉండటంతో ఆగ్రహం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరువు పార్టీల ప్రతినిధులు , ప్రజలు వినతి పత్రాలు సమర్పించి తమ గోడును చెప్పుకునేందుకు వస్తే సంబంధిత అధికారులు లేకుండా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. దీనితో ప్రజలు ,పార్టీల ప్రతినిధులు వెళ్లిన 20 నిమిషాల వేచి చూసిన తర్వాత కొందరు అధికారులు సమాచారం తెలుసుకొని రావడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అనేక శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావలసి ఉండగా కేవలం నాలుగైదు శాఖల అధికారులు మాత్రమే నామమాత్రంగా హాజరయ్యారని విమర్శించారు. వారు కూడా హాజరైనట్లుగా సంతకం చేసి వెళ్లిపోయారని వాపోయారు. మండల రెవెన్యూ అధికారి మండల అభివృద్ధి అధికారి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఎన్ఎస్పి , మండల విద్యాధికారి హాజరయ్యారని తెలిపారు.మిగతా శాఖల అధికారులు కానీ కనీసం వారి కిందిస్థాయి అధికారులు కూడా అందుబాటులో లేకపోవడం శోచనీయమని అన్నారు. మండలంలోని అనేక గ్రామాల నుండి ప్రజలు పరిష్కృతిలో అధికారులందరూ అందుబాటులో ఉంటారని సమస్యలను విన్నవించుకుంటే , పరిష్కారం అవుతాయని ఆశతో వస్తారని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరుకుంటున్నారు .

## గోఖలే నగర్ విషాదం బాధాకరం



**మాజీ ఎంపీ నామ**

**టి మీడియా,ఆగస్ట్ 18,ఖమ్మం బ్యూరో:**
హైదరాబాద్ రామంతపూర్ గోఖలే నగర్ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా జరిగిన ఊరేగింపులో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పవిత్రమైన వేడుకలో రథం హైటెన్షన్ విద్యుత్ వైర్ను తాకి ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం, పలువురు గాయపడడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా ప్రభుత్వం, అధికారులు ముందస్తు భద్రతా చర్యలు పటిష్టం చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం, గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని నామ ప్రభుత్వాన్ని కోరారు.



## డబల్ బెడ్ రూమ్ ముంపునకు శాశ్వత పరిష్కారం చూపాలి

**-సీపీఎం నేత కే. నాగేశ్వరరావు**

**టీ మీడియా,ఆగస్టు18, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం పేరేపల్లి డబల్ బెడ్ రూమ్ వాసులను వరద ముంపు నుంచి కాపాడటానికి ప్రభుత్వ శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం పేరేపల్లి లో వరద ముంపుకు గురైన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది వర్షాకాలంలో వరదొచ్చినప్పుడల్లా కాలనీ వాసులకు తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరదలు వచ్చినప్పుడల్లా తాత్కాలిక పునారవాసం తప్ప శాశ్వత పరిష్కారం చూపటం లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో బుగ్గ వాగు మంపు నుంచి రక్షణ కు రక్షణ గోడ కడతామని ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలు అమలుకు చిత్త శుద్ధిగా పనిచేయటం లేదన్నారు. పేరేపల్లి– మాదారం మధ్య బుగ్గ వాగు పై హైలెవెల్ వంతెన నిర్మించకపోవటంతో ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయి ఆ ప్రాంత ప్రజలు అవస్థలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంటితుడుపుగా ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు హడావుడి పర్యటనలు చేసి హామీలు ఇవ్వటం కాదని పరిష్కానికి నిధులు కేటాయించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

**-గద్దల నాగేశ్వరరావు**

**టి మీడియా, ఆగస్టు 18, పినపాక ప్రతినిధి:**ఈ నెల 20న రాష్ట్ర రాజధాని నడిబొడ్డున బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మధ్యాహ్నం రెండు గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో పానీ – పూరీ గో బ్యాక్ నినాదంతో రాష్ట్రంలో మరో తెలంగాణ ఆస్తిత్వ ఉద్యమ ఆవిర్భావ సభ నిర్వహించనున్నట్లు మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన అశ్వాపురం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ,బతుకు దెరువుకోసం తెలంగాణకు వచ్చి ఆర్థిక పరిపుష్టి సాధించి, బరితెగించి దాడులకు దిగుతున్న ఉత్తరాది మార్వాడీల పెత్తనాన్ని ప్రశ్నిస్తూ, జరుగుతున్న ఈ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న తెలంగాణ వర్తక సంఘం స్థానిక వ్యాపారులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న ఇసుక వాగు

**టి మీడియా, ఆగస్టు 18,పినపాక ప్రతినిధి:**మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అశ్వాపురం మండల పరిధిలోని ఎలకలగూడెం గ్రామ సమీపం లో వున్న ఇసుకవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఎలకలగూడెం, వేములూరు,మనుబోతులపాడు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. గొందిగూడెం, గొందిగూడెం కొత్తూరు, ఎలకల గూడెం గ్రామాల ప్రజలు పొలాల దగ్గరికి వెళ్లడానికి నిత్యం ఇసుక వాగు దాటాల్సి ఉంటుంది. వాగు ఉధృతిని తెలుసుకున్న అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి వాగును స్వయంగా సందర్శించి, ప్రజలు వాగు దాటకుండా ఉండేందుకు వాగు దగ్గర పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.





# పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

- **సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి**
- **వాగులపై హై లెవల్ వంతెనలు నిర్మించాలి**
- **కాలువల సైడ్ వాల్స్ నిర్మాణంలో లోపాలపై విచారణ జరపాలి**
- **స్థానిక సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) కృషి**
- **సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**టీ మీడియా,ఆగస్టు18, సింగరేణి (కారేపల్లి) :**

వైరా నియోజకవర్గంలో అకాల వర్షాల ప్రభావంతో వివిధ రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, పెసర, పత్తి, వరి రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు తీవ్రమయ్యాయని, మురుగునీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి, వైద్య శిబిరాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని కోరారు. పల్లిపాడు – ఏన్కూర్ రహదారిలోని లాలాపురం – తీగల బంజర – అంజనాపురం – జన్నారం గ్రామాల మధ్య వాగులపై హై లెవెల్ వంతెనలు లేకపోవడంతో రాకపోకలు స్తంభించి పోతున్నాయని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వంతెనల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, వైరా రిజర్వాయర్ కాలువల సైడ్ వాల్స్ నిర్మణ పనుల్లో నాణ్యత లోపాలు ఉన్నాయని, వరదలతో విప్పలమడక – లింగన్నపాలెం మధ్య



సైడ్ వాల్ కూలిపోయిందని ఆరోపించారు. కోట్ల రూపాయలతో మంజూరైన కాల్వల ఆధునీకరణ పనుల్లో జరిగిన లోపాలపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో అనేక వార్డుల్లో వర్షపు నీరు నిల్వ ఉండి, సైడ్ డ్రయినేజీలు పనిచేయకపోవడం, వీధి లైట్లు పనిచేయకపోవడం వంటి సమస్యలను సిపిఐ(ఎం) సర్వేలో గుర్తించినట్లు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమగ్ర కృషి చేయాలని, ఇప్పటికే సిపిఐ(ఎం) ప్రజా సమస్యలపై కృషి చేస్తుందని, ప్రభుత్వం స్పందించి దెబ్బతిన్న రోడ్లను ఆర్/బి అధికారులు వెంటనే మరమ్మతు చేయాలని ఆయన కోరారు.

# భూరికార్డుల టాంపరింగ్

కొద్దీ మొత్తం ఇచ్చి వారిని ఖాళీ చేయించి, రికార్డు ల్లో ఉండి స్థానికంగా లేని, చనిపోయిన వారి భూములు,(200ల ఎకరాలు వరకు)అసైన్డ్ భూమి కొంత స్వాధీనం చేసుకున్న సిలింగ్ భూమి (మరో 100 ఎకరాలు)సర్వే నెంబర్ లు సైతం మార్చి, కొన్నింటి కి బై నెంబర్ లు వేసి మ్యాన్యువల్ ముందుగా మార్చారు. అటు తరువాత ధరిణి లోను ఎక్కించారు. దీనిలో సింహభాగం ప్రస్తుత ఖమ్మం–సూర్యాపేట హైవెను ఆనుకుని ఉంది. రికార్డు ల్లో బినామి పేర్లతో మార్పు లు చెసిన ఈ భూమి అక్రమంలో కీలక పాత్ర పోషించిన నేత ఒకరు నర్సరీ కూడా ఏర్పటు చేసారు. బినామిలతో తనకు లీజు ఇచ్చినట్లు పత్రాలు తీసు కొన్నట్లు సమాచారం. ఈ భూములు కోసం హైవె డిజయిన్ కూడ మార్పులు చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయి..అందుకు నిదర్శనం ఎక్కడ లేని విధంగా హైవే నుండి డైరెక్ట్ ఎగ్జిట్..అక్రమార్కుడు గతంలో నర్సరీ నడిపిన నర్సరీ కి నేటికి ఉండటం అక్రమ స్థాయి తెలియ చేస్తోంది. ఈ నర్సరీ కి మీటరు లేని విద్యుత్ కనెక్ష న్ కూడా ఇచ్చి అప్పట్లో స్వామి భక్తి చాటుకున్నారు. ఈ భూములకు రైతుబంధుతో పాటు హార్టీ కల్చర్ నుండి పాలి హౌస్ లు సబ్సిడీ పై గత ప్రభుత్వ కాలంలో మంజూరు అయ్యాయి.

**పొంగులేటి ద్రుష్టి కి కొన్ని**

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దృష్టికి ఇప్పటికే రికార్డు ల ట్యాపరింగ్ విషయాలు వచ్చినట్లు తెలిసింది.ఆయన అంతర్గత విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఆ క్రమంలో ఇటీవల ప్రభుత్వ భవనం కోసం అవసరం అయిన స్థలం అంటూ క్షేత్ర స్థాయి పరిశీలన కు వెళ్లిగా కొంతమంది అధికారులను అడ్డుకున్నారు. ఆ నిరసనకు నాయకత్వం వహించిన వారు అక్రమార్కుడు గత శిష్యులు కావడం అనుమానం కలిగిస్తోంది..

**టి మీడియా వద్ద 60 ఏళ్ల రికార్డ్**

టి మీడియా క్షేత్ర స్థాయి పరిశీలనతో పాటు 60 ఏళ్ల క్రితం ఉన్న రికార్డు, ధరణి ముందు తరువాత రికార్డు లు సుమారు 300 ల పేజీ లు సేకరించడం జరిగింది. సేకరించిన రికార్డు లు ఆధారంగా సంబంధిత భూమి ప్రస్తుత పరిస్థితి గురించి ఖమ్మం ఆర్ డి ఓ ఆఫీస్ లో 13 నెలల క్రితం ధరఖాస్తు చేయడం జరిగింది. సమాచారం ఇవ్వకపోవడం తో జిల్లా సమాచార అధికారి కి పిర్యాదు చేయగా, వారు నోటిస్ ఇచ్చినా స్పందన లేదు. ఇవ్వక పోవడం వెనుక గత టాంపరింగ్ లో కీలక పాత్ర వహించిన అధికార అనధికార ప్రముఖులు ఉన్నట్లు తెలిసింది. ( రెవిన్యూ,టాంపరింగ్ వివరాలు సర్వే నంబర్ వారీగా 2వ కథనం లో)

# ములుగు జిల్లాలో కుంభవృష్టి

నేలకొరిగి చెట్లు కూలిపోయాయి. పంట పొలాల్లోకి వరద వచ్చి చేరడంతో పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా మంగపేట, ఏటూరు నాగారం మండల కేంద్రాలలో భారీ వర్షం కురిసింది.19 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.దీంతో మంగపేట మండలం గంపోనిగూడెం పెట్రోల్ పంపు, గ్రోమోర్ దుకాణం వెనుక పంట పొలాలు మునిగిపోయాయి. పలు కాలనీల్లో నీళ్లు ఇళ్లలోకి చేరాయి. కమలాపురంలో లోతట్టు ప్రాంతాలు నడుములతో నీటిలో నివాసాలు నీట మునిగాయి. కాగా, మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందును అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



## పారిశుద్ధ్య పనులు ప్రారంభించాలి

**-గడల భాస్కర్ రావు.**

**టీ మీడియా ,ఆగస్టు 18 ,కొణిజర్ల**

:కొణిజర్ల మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు విష జ్వరాలకు గురవుతున్నారని, తనికెళ్ల గ్రామంలో ఇద్దరు మహిళలు గుబ్బగుర్తిలో ఒకే చిన్నారి విశ్వ జ్వరాలు డెంగ్యూ లక్షణాల తో మృత్యువాత పడ్డారు. భారత కమ్యూనిస్టు పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులపై మండల అధికారులకు వినతి పత్రం అందజేశారు.మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశు ధ్యం అస్తవ్యస్తంగా ఉందని, మురికి కాలువలు పూడిక తీయకపోవడం , మురుగునీటి గంటలు ఉండటంవల్ల దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని మలేరియా, టైఫాయిడ్ ,డెంగ్యూ వంటి విష జ్వరాల బారిన పడి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని. వీధిలైట్లు కూడా లేకపోవడంతో విషపురుగుల బారిన కూడ పడుతున్నారని విమర్శించారు. వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య నిర్వహణ చర్యలు ఫాగింగ్ , బ్లీచింగ్, నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయటం చర్యలు చేపడితేనే గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ,స్వర్ణ రమేష్ , యాస వెంకటేశ్వరరావు , పి వెంకటి, పొట్లపల్లి సీతారాములు , నరసింహ రావు, తోట సీతారాములు గుగులోతు శ్రీను బానోత్ రామయ్య , గుమ్మిడేల్లి సైదారావు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ వాడడం మేలు

**-ఎమ్మెల్యే రాగమయి**

**టీ మీడియా ,ఆగస్టు 18 ,సత్తుపల్లి:**మహిళలు, యువతులు ఏ ఇన్వేషన్స్ వారు అందిస్తున్న ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ ను నెలసరి సమయంలో వాడటం మేలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లిలోని చెర్రీస్ రెస్టారెంట్లో ఏ ఇన్నోవేషన్స్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను సోమవారం ప్రారంభించారు. అదేవిధంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చిన వెల్లో విష్ బయో డిగ్రేడబుల్, ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జగం అశ్వినితో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్న